విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం


MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్,జగిత్యాల గురువారం 27 మార్చి 2025 పేజీలు : 5 వేల : 2.00


## బెట్టింగ్ యాప్‌లపై తెలంగాణ సర్కార్ కీలక నిర్ణయం



బెట్టింగ్ యాప్‌లపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్స్‌పై సిట్ ఏర్పాటుకు ఆదేశించింది. ఆన్‌లైన్ బెట్టింగ్‌పై సిట్ విచారణకు సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు.ఆన్‌లైన్ బెట్టింగ్ పట్ల కఠినంగా ఉండాలని నిర్ణయించామని సీఎం తెలిపారు."ఆన్‌లైన్ బెట్టింగ్ నిషేధిస్తూ గత ప్రభుత్వం చట్టం చేసింది.. కానీ అమలు జరగడం లేదు. దర్యాప్తు కోసం స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీంను వేస్తున్నాం. ప్రకటనలు చేసినా.. నిర్వహణలో భాగస్వామ్యం ఉన్నా కఠిన చర్యలు ఉంటాయి. నేరాలు చెప్పి జరగవు. నేరాల పట్ల ప్రభుత్వం అప్రమత్తంగా ఉంటుంది. గతంలో న్యాయవాదులు, వెటర్నరీ డాక్టర్ హత్యలు జరిగాయి" అని రేవంత్ అన్నారు.ఎంఎంటీఎస్ రైలులో అత్యాచారయత్నం ఘటనపై సీఎం రేవంత్ స్పందిస్తూ.. శాంతిభద్రతలపై ప్రతిపక్షం దుష్ప్రచారం చేస్తోందన్నారు. "పెట్టుబడులు రాకుండా అడ్డుకోవాలని కుట్ర చేస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో దిశ ఘటన జరిగింది. వామనరావు దంపతులను నడిరోడ్డుపై చంపేశారు. జూబ్లీహిల్స్ అత్యాచారం కేసులో బీఆర్ఎస్ నేత కుమారుడిపై చర్యలు తీసుకోలేదు. తెలంగాణ అభివృద్ధికి అడుగడుగునా అడ్డుపడుతున్నారు. కుట్రలు మాని, విజ్ఞతతో మెలగాలి" అని రేవంత్‌రెడ్డి హితవు పలికారు.

## భద్రాదిలో ఘోర ప్రమాదం

### ఒక్కసారిగా కుప్పకూలిన 6 అంతస్తుల భవనం




భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఘోర ప్రమాదం జరిగింది. భద్రాచలం పట్టణంలోని పోకల బజార్?లో నిర్మాణంలో ఉన్న ఆరంతస్తుల భవనం ఒక్కసారిగా కుప్పకూలింది.భవన నిర్మాణ కార్మికులు శిథిలాల కింద చిక్కుకున్నట్లు తెలుస్తోంది. స్థానికల ద్వారా సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. శిథిలాల కింద చిక్కుకున్న కార్మికులను బయటకు తీసుకొచ్చేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నారు. ఈ ఘటనలో ఆరుగురు కార్మికులు మృతి చెందినట్లు సమాచారం.కాగా, ప్రమాదానికి గురైన భవనం అనుమతులు లేకుండా నిర్మిస్తున్నారు. జీ ప్లస్ టూకు మాత్రమే పర్మిషన్ ఉండగా.. అంతకుమించి ఎత్తున నిర్మాణం చేపడుతుండటంతో గతంలోనే ఈవో భవన నిర్మాణ పనులను నిలిపివేశారు. అధికారులు అనుమతి నిరాకరించినప్పటికీ.. అలాగే పనులు కంటిన్యూ చేస్తున్నారు ఇంటి యజమానులు. ఈ క్రమంలోనే బుధవారం (మార్చి 26) గ్రౌండ్ ఫ్లోర్?లో పిల్లర్లు సరి చేస్తుండగా ఒక్కసారిగా భవనం కుప్పకూలింది. దీంతో కార్మికులు భవన శిథిలాల కింద చిక్కుకుపోయారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు, రెవిన్యూ, పంచాయతీ రాజ్ అధికారులు రెస్క్యూ ఆపరేషన్ చేపట్టారు. సహాయక చర్యల కోసం ఐటీసీ నుంచి ప్రొక్లెయిన్లు, క్రేన్లను రప్పించారు. నిర్మాణంలో లోపం వల్లే భవనల నేలమట్టం అయిందని అధికారులు ప్రాథమికంగా నిర్ధారించారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## యాదగిరి గుట్టకు పోటెత్తిన భక్తులు

### రికార్డ్ స్థాయిలో హుండీ ఆదాయం




యాదగిరి గుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థాన హుండీకి భారీగా ఆదాయం వచ్చింది. గత 65 రోజుల్లో యాదగిరి లక్ష్మీనరసింహ స్వామి వారి హుండీకి నగదు రూపంలో4 కోట్ల 43 లక్షల 4 వేల 995 రూపాయల ఆదాయం వచ్చిందని ఆలయ అధికారులు తెలిపారు.కానుకల రూపంలో 296 గ్రాముల బంగారం, 13 కిలోల వెండిని కూడా భక్తులు సమర్పించారని వెల్లడించారు. అదేవిధంగా విదేశీ కరెన్సీ కూడా వచ్చిందని పేర్కొన్నారు. వారాంతాల్లో, సెలవు రోజుల్లో భక్తులు భారీగా తరలివస్తుండడంతో ఆలయానికి రద్దీ పెరుగుతోంది. భక్తులు తండోపతండాలుగా తరలివచ్చి పూజలు చేసి మొక్కు తీర్చుకుంటుండడంతో ఆలయానికి భారీ ఆదాయం సమకూరుతోంది. మన డబ్బులతోపాటు విదేశీ నగదును కూడా భక్తులు సమర్పించారు. అలాగే ఆభరణాలను సైతం ఆలయ హుండీకి సమర్పించారు.

## వరంగల్ లో క్రికెట్ బెట్టింగ్ ముఠా అరెస్ట్




వరంగల్ నగరంలో క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న ముఠాను టాస్క్ ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు.వారి నుంచి రూ.1.58 లక్షల నగదు, 4 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. హైదరాబాద్ బోరబండ ఏరియాకు చెందిన చింతపండు కృష్ణ, హనుమకొండలోని పద్మాక్షి కాలనీకి చెందిన మేడిశెట్టి నరేశ్, వరంగల్ జిల్లా రాయపర్తి మండలానికి చెందిన పులి ఓంకార్, వరంగల్ పైడిపల్లికి చెందిన పల్లపు సురేశ్, హనుమకొండ కుమ్మరివాడకు చెందిన కేతిరి రంజిత్, ఏపీలోని కాకినాడకు చెందిన పండు గ్యాంగ్?గా ఏర్పడ్డారు.ఐపీఎల్ సీజన్ నడుస్తుండటంతో క్రికెట్ బెట్టింగ్ కు సంబంధించిన ఓ యాప్ ద్వారా వీళ్లంతా బెట్టింగ్ నిర్వహిస్తున్నారు. సమాచారం అందుకున్న టాస్క్ ఫోర్స్ పోలీసులు మంగళవారం రాత్రి హనుమకొండ పద్మాక్షికాలనీలోని మేడిశెట్టి నరేశ్ ఇంటి వద్ద బెట్టింగ్ నిర్వహిస్తుండగా తనిఖీలు చేపట్టారు. కృష్ణ, నరేశ్, పులి ఓంకార్ ను పట్టుకున్నారు. సురేశ్, రంజిత్, పండు పరారీలో ఉన్నారు. బెట్టింగ్ కు పాల్పడుతున్న వీరిని విచారణ కోసం హనుమకొండ పోలీసులకు అప్పగించారు. ముఠాను పట్టుకున్న టాస్క్ ఫోర్స్ సీఐ ఎం.రంజిత్ కుమార్, ఎస్సై వి.దిలీప్, సిబ్బందిని ఏసీపీ ఏ.మధుసూదన్ అభినందించారు.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA


## రేషన్ కార్డుదారులకు మంత్రి

### అదిరిపోయే శుభవార్త




తెలంగాణ రేషన్ కార్డుదారులకు అదిరిపోయే శుభవార్త చెప్పారు పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి బియ్యంతో పాటు నిత్యవసర సరుకులు ఇకపైన పూర్తి స్థాయిలో అందిస్తామని ఆయన అసెంబ్లీ వేదికగా ప్రకటించారు.చౌక ధరల దుకాణాల్లో ఇకనుంచి రేషన్ బియ్యంతో పాటు నిత్యవసర సరుకులు పంపిణీ చేస్తామని మంత్రి తెలిపారు. లబ్ధిదారులు ఇకపైన రేషన్ షాపుల్లో నిత్యవసర సరుకులు తీసుకువెళ్లాలని కోరారు. రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం కూడా పంపిణీ చేయబోతున్నట్లు వెల్లడించారు. అలాగే ఎస్ఎల్బీసీలో కొనసాగుతున్న రెస్క్యూ ఆపరేషన్ పై కూడా కీలక ప్రకటన చేశారు. ఇప్పటివరకు రెండు మృతదేహాలను వెలికి తీసినట్లు వెల్లడించారు. మిగిలిన డెడ్ బాడీలను త్వరలోనే బయటకు రెస్క్యూ టీం తీసుకువస్తుందని తెలిపారు. సహాయక చర్యలు పూర్తికాగానే ఎస్ ఎల్ బీసీ ప్రాజెక్టు పూర్తి చేస్తామని ఆయన వెల్లడించారు.

"ఓర్పు చేదుగా ఉంటుంది,
కానీ దాని ఫలితం మాత్రం మధురంగా ఉంటుంది".
-నాగపూరి రాజు

## బీసీ కులాల స్థితిగతులు తెలుసుకునేందుకు పర్యటన



**-బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్, సభ్యులు...**

**వేములవాడ, మార్చి -26 (మన వార్త ప్రతినిధి దెబ్బుట్టి ప్రవీణ్)**

బీసీ కులాలలోని పిచ్చగుంట్ల, బుడబుక్కల, దొమ్మరి, తమ్మల కులాల స్థితిగతులను తెలుసుకునేందుకు తాము ఇక్కడికి వచ్చామని బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ తెలిపారు. రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ జీ నిరంజన్, సభ్యులు రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్, శ్రీమతి రంగు బాలలక్ష్మి బుధవారం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు.అనంతరం ఆలయ చైర్మెన్ గెస్ట్ హౌస్ ఆవరణలో మీడియా సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల సోషియో, ఎకనామిక్ కుల గణన సర్వే నిర్వహించి, అసెంబ్లీ లో బీసీల రిజర్వేషన్ పెంపు బిల్లు ఆమోదించిందని వెల్లడించారు. తమ కులం పేరు విద్యాలయాలు, ఉద్యోగ స్థలాల్లో పిలుచు కునేందుకు ఇబ్బంది పడుతున్నామని, ప్రత్యామ్నాయ పేరు ఇవ్వాలని పిచ్చగుంట్ల, బుడబుక్కల, దొమ్మరి వారు విజ్ఞప్తులు అందజేశారని వివరించారు. వారి కులాల పేరు మార్పు కోసం ఇప్పటికే ఆయా కులాల ప్రతినిధులతో చర్చించామని తెలిపారు. విజ్ఞప్తులు అందజేసిన వారి స్థితిగతులు నేరుగా తెలుసుకునేందుకు జిల్లా పర్యటనకు తాము వచ్చామని చైర్మెన్ పేర్కొన్నారు. పరిశీలన అనంతరం ఈ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని స్పష్టం చేశారు. జిల్లాలోని వేములవాడ, సిరిసిల్ల లోని పలు ప్రాంతాల్లో పర్యటిస్తామని వివరించారు.కార్యక్రమంలో బీసీ సంక్షేమ అధికారి రాజ మనోహర్ రావు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రాజన్నను దర్శించుకున్న బీసీ కమిషన్ చైర్మన్, సభ్యులు



**రాజన్న సిరిసిల్ల, మార్చి -26 (మన వార్త ప్రతినిధి దెబ్బుట్టి ప్రవీణ్)**

రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ జీ నిరంజన్, సభ్యులు రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్, శ్రీమతి రంగు బాలలక్ష్మి బుధవారం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా కమిషన్ చైర్మన్, సభ్యులకు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలుకగా, స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించగా, ఈఓ వినోద్ ప్రసాదం అందజేశారు. అనంతరం చైర్మన్, సభ్యులను ఆలయ అర్చకులు ఆశీర్వచనం కార్యక్రమంలో బీసీ సంక్షేమ అధికారి రాజ మనోహర్ రావు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం కార్పొరేషన్ ఏర్పాటు బిల్లు అసెంబ్లీలో ఆమోదం హర్షం వ్యక్తం



**-పట్టుబట్టి కార్పొరేషన్ సాధించిన కూనంనేని కి ధన్యవాదాలు తెలిపిన...**

**-మైనార్టీ నాయకులు నయీమ్ ఖురేషి...**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మార్చి 26 (మన వార్త ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.కొత్తగూడెం మున్సిపాలిటీ పాల్వంచ మునిసిపాలిటీ తో పాటు సుజాతనగర్ మండల పరిధిలో ని ఏడు గ్రామపంచాయతీలు కలుపుతూ కొత్తగూడం మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటు చేస్తూ రాష్ట్ర అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బిల్లుకు ఆమోదం లభించిన సందర్భంగా పట్టుబట్టి నియోజకవర్గాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయాలని సంకల్పంతోనే కార్పొరేషన్ ఏర్పాటుకు శక్తి వంచన లేకుండా కృషిచేసి కార్పొరేషన్ సాధించిన కొత్తగూడెం శాసనసభ్యులు తెలంగాణ రాష్ట్ర సిపిఐ కార్యదర్శి గౌరవనీయులు కూనంనేని సాంబశివరావు కి ,రాష్ట్ర ప్రభుత్వానికి కొత్తగూడెం పాల్వంచ సుజాతనగర్ ముస్లిం మైనార్టీల తరుపున కృతజ్ఞతలు తెలిపినారు.

## పాల్వంచలో కన్నుల పండుగలవేంకటేశ్వరస్వామి కల్యాణం



**-వేడుకల్లో పాల్గొని భక్తులకు శుభాకాంక్షలు తెలియజేసిన..**

**-సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా...**

**భద్రాది కొత్తలం జిల్లా మార్చి 26 (మన వార్త ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండల కేంద్రంలోని. శ్రీనివాస కాలనీ నందు. త్వరలోనే శ్రీనివాస్ కాలనీ వేంకటేశ్వర స్వామి శ్రీనివాసగిరి(గుట్ట) అభివృద్ధి పనులకు స్థానిక శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు శ్రీకారంచుట్టనున్నారు. ఈ యొక్క కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె, సాబీర్ పాషా.సీపీఐ పట్టణ కార్యదర్శి అడుసుమిల్లి సాయిబాబా, సహాయ కార్యదర్శి ఉప్పుశెట్టి రాహుల్, అన్నారపు వెంకటేశ్వర్లు, మాజీ కౌన్సిలర్ చెన్నయ్య, బీవీ సత్యనారాయణ, కృష్ణ, సురేష్, సత్యనారాయణ, ఎస్.కె.లాల్ పాషా, నరేందర్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక టిప్పర్ పట్టివేత...

**-ఎస్సై కదిరే శ్రీకాంత్ గౌడ్..**




**ఇల్లంతకుంట మార్చి 26 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు):**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలో అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని ఇల్లంతకుంట ఎస్సై శ్రీకాంత్ గౌడ్ అన్నారు.బుధవారం రోజున వెంకట్రావుపల్లి గ్రామ కెనాల్ సమీపంలో దగ్గర నుండి ఇసుక తరలిస్తున్నట్లు పక్క సమాచారంతో ఎస్సై శ్రీకాంత్ గౌడ్ అక్కడికి వెళ్లి ఎలాంటి అనుమతి లేకుండా ఇసుక తరలిస్తున్న టిప్పర్ ను పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు తెలిపారు.నిందితుడు సిద్దిపేట జిల్లా నారాయణరావుపేట మండలం మాటెండ్ల గ్రామానికి చెందిన మల్కి నగేష్ పై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై శ్రీకాంత్ గౌడ్ తెలిపారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## బిఎస్పీ జిల్లా అధ్యక్షుడిగా తడికల శివకుమార్ నియామకం



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మార్చి 26( మన వార్తా ప్రతినిధి)**

బహుజన్ సమాజ్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు గా తడికల శివకుమార్ ను బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మందా ప్రభాకర్ నియమించారు. బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా స్థాయి ముఖ్య నాయకుల సమీక్షా సమావేశానికి ముఖ్య అథిది గా హాజరైన ఆయన ఈ మేరకు ఆదేశాలు జారీచేశారు.కొత్తగూడెం పట్టణం లోని లేపాక్షి హెూటల్ మీటింగ్ హాల్ లో సోమవారం నాడు జరిగిన కార్యక్రమం ద్వారా ఈ నియామకం చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఎస్సిఎస్టిబిసి మత మైనారిటీల రాజ్యాంగ హక్కులు ప్రమాదంలో ఉన్నాయని, వారి హక్కులకు బిఎస్పీ రాజ్యాంగ రక్షణ, అమలు పోరాటం బాసటగా ఉంటుంది అని తెలియజేశారు. ప్రజాస్వామ్య శక్తులన్నీ రాజ్యాంగ రక్షణ కొరకు బిఎస్పీ తో కలసి రావాలని పిలుపునిచ్చారు. నూతనంగా జిల్లా అధ్యక్షుడు గా నియమించ బడిన తడికల శివకుమార్ కు శుభాకాంక్షలు తెలియజేస్తూ , పార్టీ కల్పించిన ఈ సదవకాశాన్ని వినియోగించుకుని,పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. ఈ సంధర్భంగా నూతనంగా జిల్లా అద్యక్షుడిగా నియమించ బడిన తడికల శివకుమార్ మాట్లాడుతూ పార్టీ రాష్ట్ర అద్యక్షులు మందా ప్రభాకర్ కి కృతజ్ఞతలు,ధన్యవాదాలు తెలియజేస్తున్నానని, పార్టీ నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు శక్తిమేరకు కృషి చేస్తానని అన్నారూ.ఈ కార్యక్రమం లో జిల్లా పరిధిలో ని బిఎస్పీ నాయకులు పాల్గొన్నారు.

## ముద్విన్ ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలోవనమహెూత్సవం



**కర్తాల్ మార్చి 26 మన వార్త ప్రతినిధి**

**-ముద్విన్, కడ్తాల వానవి కన్యకా పరమేశ్వరి ఆలయాల అభివృద్ధికి కృషి...**

కడ్తాల మండలంలోని ముద్విన్ గ్రామానికి చెందిన ఆర్యవైశ్యులు వనమహెూత్సవం (చెట్లల పండుగ ) కార్యక్రమం జరుపుకున్నారు. ఇందులో భాగంగా అయ్యాసాగర్ క్షేత్రంలో కుటుంబ సభ్యులతో ఘనంగా జరుపుకున్నారు. ఈ వనమహెూత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిసిసిబి డైరెక్టర్ ఆమనగల్లు సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా, రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షుడు అర్థం లక్ష్మయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు గంప శ్రీనివాసులు హాజరయ్యారు. ఈ సందర్భంగా అయ్య సాగర క్షేత్రంలోని వీరభద్ర స్వామి, శివాలయాలను దర్శించుకుని అక్కడ ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కుటుంబ సభ్యులు పిల్లాపాపలతో కలిసి వన భోజనం చేశారు. ఈ సందర్భంగా ముద్విప్ గ్రామంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయ అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని కోరారు. అదేవిధంగా కడ్తాల్ పట్టణంలో వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ అభివృద్ధికి తమ వంతు తోడ్పాటు అందిస్తామని పలువురు పేర్కొన్నారు. అనంతరం ప్రతి ఇంటి నుంచి చందాల రూపంలో డబ్బులు జమ చేసి ఆర్యవైశ్యుల ఆలయాల అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం పొలిటికల్ చైర్మన్ రవికుమార్ గుప్తా, జిల్లా ఉపాధ్యక్షులు అర్థం వాసుదేవ్ గుప్త, చింతల వెంకటయ్య గుప్తా, అర్థం చంద్రయ్య గుప్తా, శేఖర్, మురళి, అర్థం అమరేష్, శ్రీను, చింతల వెంకటయ్య, చింతల శ్రీను, అర్థం యాదయ్య, బెజవాడ యాదయ్య, ప్రకాష్, వేముల రమేష్, అనిల్, అందుగుల రాజు, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన పాండు గౌడ్



**గజ్వేల్ మార్చు 26(మన వార్త ప్రతినిధి జీ మురళి)**

సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం పాములపర్తి గ్రామంలో నీల సాయిలు అనారోగ్యంతో మృతి చెందగా విషయం తెలుసుకున్న తాజా మాజీ ఎంపీపీ పాండుగౌడ్ బుదవారం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి ఆర్థిక సహాయం అందజేశారు వారితో పాటు బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పిట్ల మహేష్, కరుణాకర్, మ్యాకల శ్రీనివాస్, బాలస్వామి, తదితరులు ఉన్నారు.

## జర్నలిస్టుల ఇళ్ల స్థలాల పోరాటానికి సంపూర్ణ మద్దతు




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మార్చి 26 మన (వార్త ప్రతినిధి)**

కొత్తగూడెం:-జర్నలిస్టుల ఇండ్ల స్టాలాల సాధన 7వ రోజు నిరసన దీక్షకు సంపూర్ణ మద్దతు తెలిపి,వెంటనే వారికి ఇండ్ల స్థలాలు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరిన మాదిగ జే.ఏ.సి.రాష్ట్ర జనరల్ సెక్రటరీ: మోదుగు జోగారావు జర్నలిస్టులు తమ ఇండ్ల సాధన కోసం చేస్తున్న 7వ రోజు నిరసన దీక్ష శిభిరాన్ని మాదిగ జే.ఏ.సి.విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు నరాల రాజేష్ తో కలిసి సందర్శించిన మాదిగ జే.ఏ.సి.రాష్ట్ర జనరల్ సెక్రటరీ మోదుగు జోగారావు వారికి పూర్తి మద్దతు ప్రకటించినారు.మోదుగు జోగారావు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కావాలని,మా ఉద్యోగాలు మాకు,మా నీళ్లు మాకు,మా నిధులు మాకు కావాలని కొత్తగూడెం నుంచే మొదలు అయ్యిందని,మీడియా,జర్నలిస్టులు ద్వారానే తెలంగాణ ఏర్పాటు బావజాలం విశ్వ వ్యాప్తం అవ్వటం వలన ఆర్టికల్ 3 ప్రకారం తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయ్యిందని,ఇందులో జర్నలిస్టుల పాత్ర చాలా గొప్పదని కొనియాడినారు.వారి కష్టాలను పంటి బిగువ కింద పెట్టుకొని సమాజాన్ని మేలుకొలేపే గురుతర బాధ్యతను మోస్తున్నారని,వారి న్యాయమైన డిమాండ్ ఇండ్ల స్థలాలు వారికి ప్రజా ప్రభుత్వం కేటాయించాలని కోరినారు.ప్రపంచం మొత్తం కరోనతో గడ,గడ లాడి పోతుంటే జర్నలిస్టులు వారి ప్రాణాలను సైతం లెక్క చేయకుండా ప్రజా శ్రేయస్సేకే అంకితం అయ్యి సంపూర్ణ సేవ చేసినారని గుర్తు చేసినారు.రోజు కూలికి కనీస వేతనం ఉంటుంది,కానీ ఎలాంటి జీత బత్యాలు లేకుండా సమాజ సేవ చేస్తున్న జర్నలిస్టులకు కేటాయించిన ఇండ్ల స్థలాలను వెంటనే కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరినారు.పేదల పక్షాన నిలబడే గొంతుక గౌ.శాసన సభ్యులు శ్రీ కూనంనేని సాంభశివరావు వెంటనే జర్నలిస్తుల సమస్యకు పరిస్కారం చూపి,అర్హులైన జర్నలిస్టులకు ఇండ్ల స్టలాలు ఇప్పించాలని కోరినారు.

## ఏ ఎం ఆర్ ఫౌండేషన్ చేత ప్రారంభించిన చలివేంద్రం సేవా



**శేరిలింగంపల్లి మార్చ్ 26 (మన వార్త ప్రతినిధి)**

ఏం ఆర్ వై ఫౌండేషన్ సౌజన్యంతో హనుమాన్ టెంపుల్ మసీద్ బండ దగ్గర,గుల్మోహార్ చౌరస్తా రోడ్ మరియు లింగంపల్లి రైల్వే ఓవర్ బ్రిడ్జ్ శేరిలింగంపల్లి 106 డివిజన్ సేవ ప్రారంభమైంది.ఈ కార్యక్రమం ద్వారా ప్రయాణికులు, రోడ్డుపక్క కార్మికులు మరియు సామాన్య ప్రజలకు తాజా త్రాగునీరు అందిస్తున్నాము.ఈ సందర్భంగా ఏం ఆర్ వై ఫౌండేషన్ ఫౌండర్ %డ% చైర్మన్ మరబోయిన రవి యాదవ్ రిబ్బన్ కట్ చేసి ఈ చలివెంద్రం సేవను ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ,ఈ వేసవి వేడిలో ప్రతి ఒక్కరూ తాజా నీటితో తమ దాహాన్ని తీర్చుకోవాలనేది మా ఫౌండేషన్ లక్ష్యం.ఇదే మా సామాజిక బాధ్యత అని ఆయన తెలిపారు.మా ఫౌండేషన్ ఒక లక్ష్యం పేదప్రజలకు ఎల్లప్పుడు అండగా ఉండడమే నా ఫౌండేషన్ యొక్క ప్రధమ లక్ష్యం మా ఏం ఆర్ వై సమస్త ద్వారా ప్రజలకు ఇంకెన్నో మంచి పనులతో మందు కొచ్చి పేదవాడు అని లేకుండా ఉండాలని ఆ భగవంతున్ని కోరుకుంటూ ఈ చలివేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రంలో రాములు,రవికుమార్,గడ్డం శ్రీనివాస్,కొండగల్ శ్రీనివాస్,స్వామినాథ్,వెంకటాచారి,రామ దేవి,ఆశ మరోజు,స్వరూప,సుజాత,అనిత రట్టి,దివ్య,బుయ్య మలేష్ గౌడ్,సాయి నందన్ ముదిరాజ్,గంగాధర్ గౌడ్,సత్యనాధ్ గౌడ్,మున్నా,సురేష్ యాదవ్,శ్రీకాంత్ యాదవ్,విష్ణువర్ధన్ చర్య,మహేష్,సంపత్ యాదవ్,గడ్డ మహేష్,అనిల్ యాదవ్, మహేష్ యాదవ్,సాయి,ప్రవీణ్ యాదవ్,శ్రీశైలం యాదవ్,ఎంకటేష్ యాదవ్, మహేష్ స్థానిక ప్రజలు,సామాజిక సేవకులు మరియు ఫౌండేషన్ వాలంటీర్లు ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం చేశారు.

## భీమ్ ఆర్మీ ఆజాద్ సమాజ్ పార్టీ శేరిలింగంపల్లి నియోజకవర్గం ఇంచార్జి గా షేక్ అస్లాం



**శేరిలింగంపల్లి మార్చ్ 26 (మన వార్త ప్రతినిధి)**
శేరిలింగంపల్లి నియోజక వర్గం కి చెందిన ప్రముఖ మైనారిటీ నాయకుడు షేక్ అస్లాం భీమ్ ఆర్మీ ఆజాద్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వనం మహేందర్ చేతుల మీదుగా శేరిలింగంపల్లి పార్టీ ఇంచార్జీ గా నియామక పత్రం అందుకున్నారు,అనంతరం షేక్ ఇస్లాం పత్రికా సమావేశంలో మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి శేరిలింగంపల్లి నియోజకవర్గం ఇంచార్జి గా నియమించినందుకు సోదరులు వనం మహేందర్ కు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. శేరిలింగంపల్లి నియోజక వర్గంలో భీమ్ ఆర్మీ ఆజాద్ సమాజ్ పార్టీని బలోపేతం చేయడానికి యువత భాగస్వామ్యంతో ప్రణాళిక ప్రకారం పనిచేస్తాం అని తెలిపారు,అలాగే సుదీర్ఘ కాలంగా పనిచేస్తున్నా తెలుగుదేశం పార్టీకి రాజీనామా చేశా అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ అధ్యక్షులు ఎండీ రఫీక్, వైస్ ప్రెసిడెంట్ ఇస్మాయిల్, ఆజం అలీ, అఖిల్, సాజిత్, శ్రీనివాస్, జంగిర్ తదితరులు పాల్గొనీ అస్లాం కి శుభాకాంక్షలు,అభినందనలు తెలిపారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత




**-ఎస్సై కదిరే శ్రీకాంత్ గౌడ్.**
**ఇల్లంతకుంట మార్చి 26 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు):**
ఇల్లంతకుంట మండలంలో అనుమతి లేకుండా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ ను పట్టుకున్న ఎస్సై శ్రీకాంత్ గౌడ్.వివరాలలోకి వెళితే తహసిల్దార్ సిబ్బంది గస్తీ తిరుగుతుండగా బుధవారం రోజున కందికట్కూర్ గ్రామానికి చెందిన దొమ్మాటి అజయ్ అనే వ్యక్తి ఎలాంటి అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తూ కందికట్కూరు గ్రామంలోని సబ్ స్టేషన్ కి చేరుకునే సరికి ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ను పట్టుకొని పోలీస్ స్టేషన్ కి తీసుకువచ్చి ఫిర్యాదు ఇవ్వగా నిందితునిపై ఎస్సై శ్రీకాంత్ గౌడ్ కేసు నమోదు చేసి రిమాండ్ కు పంపించినట్లు తెలిపారు.మండలంలో అక్రమంగా ఇసుక ఎలాంటి అనుమతులు లేకుండా తరలించినట్లయితే కఠిన చర్య తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.

## ఆత్మ కమిటీ చైర్మన్ గా మద్దూర్ మల్లారెడ్డి ఎన్నిక




**గజ్వేల్ మార్చు 26(మన వార్త ప్రతినిధి జీ మురళి)**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ కాంగ్రెస్ పార్టీ ఆత్మ కమిటీ చైర్మన్ గా మద్దూర్ మల్లారెడ్డి ఎన్నిక కాగా బుదవారం గజల్ పట్టణంలో ర్యాలీగా బయలుదేరి అంబేద్కర్ విగ్రహానికి, ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఐఓసీ కార్యాలయానికి చేరుకున్న కాంగ్రెస్ శ్రేణులు, ఆత్మ కమిటీ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించిన ఆత్మ కమిటీ చైర్మన్ మల్లారెడ్డి, ఆత్మ కమిటీ డైరెక్టర్లు, ఈ ఆత్మ కమిటీలో 24 మంది డైరెక్టర్లతో చైర్మన్ పదవి బాధ్యతలు తీసుకున్న సందర్భంగా వారు మాట్లాడుతూ నాకు ఈ పదవి ఇచ్చిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ కు సీఎం రేవంత్ రెడ్డి కు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కు ఐటీ శాఖ మంత్రి సుధీర్ బాబు కు జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్, మైనంపల్లి హనుమంతరావుకు, టిపిసిసి అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు, మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డికి కాంగ్రెస్ కార్యకర్తలకు అందరికీ నా యొక్క హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు నాకు ఇచ్చిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించి రైతులకు నాయకులకు అందరికీ అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు, ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ డైరెక్టర్లు, రామచంద్ర రెడ్డి జాలిగామ రాజా లింగం గౌడ్, జానీ, సయ్యద్ బాబా, గౌడ్ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర నాయకులు రాచకొండ ప్రశాంత్, కాంగ్రెస్ నాయకులు వెంకట నరసింహారెడ్డి, గోపాల్ రావు, భాను ప్రకాష్ రావు, ఏర్ల రాజశేఖర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వీనస్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం




**శంకరపట్నం:మార్చి 26(మనవార్త ప్రతినిది నేరెళ్ల సంతోష్)**
శంకరపట్నం మండలం మొలంగూర్ గ్రామంలో బుధవారం కేశవపట్నం వీనస్ హాస్పటల్ మేనేజింగ్ డైరెక్టర్ దిలీప్ ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎండి కనకం శ్రీనివాస్ 300 మందికి బిపి,షుగర్,సిబిసి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో వీనస్ హాస్పిటల్ డాక్టర్లు మహేష్,వేణు వైద్య సిబ్బంది గ్రామప్రజలు పాల్గొన్నారు.

## ఈనెల 29న కేశవపట్నం వారసంతకు వేలం పాట



**-ఎంపీడీవో:గోల్కొండ కృష్ణ ప్రసాద్..**
**శంకరపట్నం:మార్చి26(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**
శంకరపట్నం మండలం కేశవపట్నం గ్రామపంచాయతీలో ఈనెల 29న వారసంతకు వేలంపాట నిర్వహిస్తున్నట్లు గ్రామ స్పెషల్ ఆఫీసర్ ఎంపీడీవో కృష్ణ ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ వేలంలో పాల్గొనే వేలం పాటదారులు రూ.10వేల ధరావత్ చెల్లించి పాల్గొనాలని తెలిపారు.వారసంత సొంతం చేసుకున్న పాటదారుడు 50% రుసుమ చెల్లించాలని,మిగతా 50% దశలవారీగా చెల్లించాలని తెలిపారు. ఈ వారసంతా వేలంపాటలో మండల ప్రజలు పాల్గొని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## భద్రాచలం పట్టణములో నిర్మాణంలో ఉన్న భవనం కూలి ఆరుగురు మృతి పట్ల రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు తీవ్రదిగ్భ్రాంతి ని వ్యక్తం చేశారు



**-సహాయ చర్యలపై మంత్రి తుమ్మల ఆరా...**
**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మార్చి 26 ( మనవార్త ప్రతినిధి)**
హైదరాబాదులో ఉన్న మంత్రి తుమ్మల భద్రాచలం లో జరిగిన ఘటనపై భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధికారులతో ఫోన్లో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు శిధిలాలు కింద చిక్కుకున్న కార్మికులను వెంటనే ఆసుపత్రికి చేర్పించి మెరుగైన వైద్య సహాయం అందించాలని మంత్రి తుమ్మల అధికారులు ఆదేశించారు దక్షిణ అయోధ్యగా పేరు కావున భద్రాచలంలో ఇలాంటి ఘటనలు జరగటం దురదృష్టకరమని చనిపోయిన కుటుంబాలకు మంత్రి తన తీవ్ర ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు పరిస్థితి పూర్తిగా పర్యవేక్షించాలని మంత్రి తుమ్మల అధికారులు ఆదేశించారు భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా అధికారులు పగడ్బందీ చర్యలు తీసుకోవాలని మంత్రి తుమ్మల ఆదేశించారు

## మున్సిపల్ కార్యాలయం ముందు జరుగు ధర్నాను జయప్రదం చేయండి




**-సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బట్టు పల్లి అనురాధ...**
**యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి / 26 / మన వార్త జిల్లా ప్రతినిధి**
యాదాద్రి భువనగిరి జిల్లాలో పేరుకుపోయిన ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 29న మున్సిపల్ కార్యాలయం ముందు జరుగు ధర్నాలో ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సుందరయ్య భవన్ లో జరిగిన పట్టణ కమిటీ సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వాలు మారినా పట్టణంలో దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న సమస్యలు పరిష్కారం కాక ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ముఖ్యంగా ఇందిరమ్మ కాలనీలో రోడ్లు , మోరీలు , నీటి వసతి లేక ప్రజల అవస్థలు పడుతున్నారు. నిర్మాణం పూర్తయిన ఇంకా ప్రారంభానికి నోచుకోని ఇంటిగ్రేడ్ మార్కెట్ భవనం , అంబేద్కర్ భవనం అలాగే అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు , లబ్ధిదారులకు పట్టా కాయితాలు ఇచ్చారు..కానీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో మౌలిక వసతులు పూర్తి కాలేదు నిధులు శాంక్షన్ అయినా పనులు పూర్తి చేయనటువంటి అధికారుల వైఫల్యం తక్షణమే పెండింగ్ పనులు పూర్తి చేసి లబ్ధిదారులకు ఇండ్లను ఇవ్వాలని అన్నారు. ప్రభుత్వం ఇచ్చినటువంటి హామీలలో మహాలక్ష్మి పథకం ద్వారా ప్రతి మహిళకు 2,500 వెంటనే ఇవ్వాలని పెండింగ్ లో ఉన్న రేషన్ కార్డు , పెన్షన్లు , వెంటనే ఇవ్వాలని అన్నారు. పట్టణంలో నెలకొన్న సమస్యల పైన జరిగే ధర్నాలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ , పట్టణ కార్యదర్శి వర్గ సభ్యురాలు కల్లూరి నాగమణి ,పట్టణ కమిటీ సభ్యుడు వల్దాస్ అంజయ్య పాల్గొన్నారు.

## చట్టసభల్లో బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదంపై బీసీ కమిషన్ నేతలకు కృతజ్ఞతలులి



**-కోటిలోని మహిళా యూనివర్సిటీకి వీరనారి చాకలి ఐలమ్మ పేరు పెట్టడం గర్వకారణం...**
**-బీసీ కమిషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపిన రాష్ట్ర రజక సంఘం కన్వీనర్ మైలారం రాము....**
**వేములవాడ మార్చి 26 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్)**
ఈ మధ్య కాలంలో చారిత్రాత్మక మైనటువంటి బీసీ రిజర్వేషన్ బిల్లు చట్టసభల్లో ఆమోదం పొందిన శుభ సందర్భంగా నేడు వేములవాడలో పర్యటిస్తున్న రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ వారి బృందానికి రాష్ట్ర రజక సంఘం కన్వీనర్, వేములవాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు మైలారం రాము ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాజన్న ఆలయంలో వారిని మర్యాదపూర్వకంగా కలిసి రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు చేపడుతున్నటువంటి సంక్షేమ పథకాలను అడిగి తెలుసుకున్నారు. ఈ మధ్యకాలంలో వీరనారి చాకలి ఐలమ్మ పేరును కోటిలోని మహిళా యూనివర్సిటీకి ప్రతిపాదించడం చాలా గొప్ప విషయమని ఇది యావత్ రజక కులానికి గర్వకారణమని కొనియాడారు. అనేకమంది బీసీ కులాలు ఇప్పటికి కూడా చేతివృత్తులపైనే ఆధారపడుతున్నారని వారి ఆర్థిక సామాజిక అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం బీసీ కమిషన్ ద్వారా మరింతగా తోడ్పాటు అందిస్తే బీసీ కులాలు అభివృద్ధి దిశగా ముందుకు వెళ్లే అవకాశం ఉంటుందని ఆయన ఆకాంక్షించారు. బీసీల అభివృద్ధికి పాటుపడుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు ధన్యవాదాలు తెలియజేశారు. వారి వెంట స్థానిక కాంగ్రెస్ పార్టీ నేతలు బిసి సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అగ్రహారం ఆంజనేయ స్వామి ఆలయంలో 28వ తేదీన హుండీ లెక్కింపు



**వేములవాడ మార్చి 26 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్)**
వేములవాడ మండలం అగ్రహారం ఆంజనేయస్వామి హుండీ లెక్కింపు ఈనెల 28వ తారీకు నాడు ఉదయం 10 గంటలకు నిర్వహించబడును అని అగ్రహారం కార్యనిర్వహణ అధికారి ఎన్ శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలియజేశారు ఈ హుండీ లెక్కింపు పర్యవేక్షణ దేవాదాయ శాఖ జగిత్యాల డివిజన్ పరిశీలకులు,వ్యవస్థాపక కుటుంబ సభ్యుల పర్యవేక్షణలో, అర్చకులు,సిబ్బంది, భక్తుల పర్యవేక్షణలో హుండీలు లెక్కించబడును అని తెలియజేశారు

## 108 బంగారు పుష్పాలతో అష్టదళ పాదపద్మార్చన..



**-ఆహా ఏమి ఇ భాగ్యము.. శ్రీనివానుడి నిత్య కళ్యాణ మహోత్సవం..**
**-స్వామి వారిని చూసి ఆనంద పరవశులై శ్రీనివాసుడి భక్తులు..**
**యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి / 26 / మన వార్త జిల్లా ప్రతినిధి**
యాదాద్రి తిరుమల స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో బుధవారం రోజు ఉదయం సుప్రభాత సేవతో మొదలుకొని రాత్రి ఏకాంత సేవ వరకు పలు కార్యక్రమాలను చేపట్టినట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు తెలిపారు. బుధవారం సందర్భంగా స్వామివారి పాదారవిందములకు ఒక వంద ఎనిమిది బంగారు అష్టదళ పద్మ పుష్పాలతో స్వామి వారికి అష్టోత్తర శతనామాలతో అష్టదళ పాదపద్మార్చన సేవ చేయడం జరిగింది. భక్తులు శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని ఆనంద పరవశులైనారు. ఉదయం 10:30 లకు జగదేక చక్రవర్తి అయిన శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి నవరత్న ఖచిత స్వర్ణాభరణాలతో , పరిమళ భరిత పుష్ప మాలలతో అలంకరించి శ్రీ స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని ఆలయ ప్రధాన అర్చకులు దిట్టకవి శ్రవణాచార్యులు దివ్యకరములచే అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు శ్రీవారి కల్యాణ మహోత్సవాన్ని చూసి ఆహా ఏమి ఈ భాగ్యము శ్రీనివాసుడి నిత్య కళ్యాణ మహోత్సవం చూసిన కనులు పండుగ చూడని కనులు దండగ అంటూ కొనియాడారు. స్వర్ణగిరిలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి నిత్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో భాగంగా నేడు సుమారు 3000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6:30 కు అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమివగా భక్తులు నయన మనోహరంగా శ్రీవారిని దర్శించి ఆనంద పరవశులైనారు.బుధవారం రోజు స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ గోపికృష్ణలు తెలిపారు.

# క్రీడలతోనే శారీరక, మానసిక ఉల్లాసం లభిస్తుంది



**-విధి నిర్వహణలో నిత్యం బిజీగా ఉండే పోలీసులు క్రీడలపై దృష్టి సారించాలి..**
**-పోలీస్ అధికారులకు, సిబ్బందికి వేములవాడ ఏ.ఎస్పీ శేషాద్రిని రెడ్డి సూచన...**
**వేములవాడ మార్చి (మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్)**

విధి నిర్వహణలో భాగంగా ప్రతిక్షణం అప్రమత్తంగా ఉండే పోలీసులపై తీవ్ర ఒత్తిడి ఉంటుందని, ఈ ఒత్తిడిని జయించేందుకు క్రీడలు ఎంతో దోహదం చేస్తాయని వేములవాడ సబ్ డివిజన్ ఏ.ఎస్పీ శేషాద్రిని రెడ్డి సూచించారు. పోలీసు అధికారులు, సిబ్బందిలో ఒత్తిడిని తగ్గించి వారు శారీరక, మానసిక దృఢత్వం పెంపొందించాలనే లక్ష్యంతో వేములవాడ పట్టణంలోని సబ్ డివిజన్ కార్యాలయంలో ఏ.ఎస్పీ ఆధ్వర్యంలో ప్రత్యేక షటిల్ కోర్టు ఏర్పాటు చేశారు. ఈ కోర్టును బుధవారం రాత్రి సబ్ డివిజన్ పరిధిలోని అన్ని పోలీస్స్టేషన్ల సీఐలు, ఎస్సైల తో కలిసి ఏ.ఎస్పీ శేషాద్రిని రెడ్డి ప్రారంభించారు. అనంతరం వారు కాసేపు షటిల్ ఆడుతూ అధికారుల్లో ఉత్సాహాన్ని నింపారు. ఈ సందర్భంగా ఏ.ఎస్పీ మాట్లాడుతూ 24/7 విధులు నిర్వర్తిస్తున్న పోలీస్ అధికారులకు కాస్త ఉపశమనం కలిగించడంతో పాటు అధికారుల మధ్య స్నేహపూర్వక వాతావరణం నెలకొల్పలనే ప్రధాన ఉద్దేశంతో ఈ కోర్టును ఏర్పాటు చేయడం జరిగిందని, సబ్ డివిజన్ పరిధిలోని అధికారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోని మానసిక ప్రశాంతతను పొందాలని సూచించారు. అనంతరం పలువురు పోలీస్ అధికారులు మాట్లాడుతూ తమ ఆరోగ్య పరిస్థితులు, శారీరక, మానసిక దృక్పథాన్ని దృష్టిలో ఉంచుకొని షటిల్ కోర్టు ఏర్పాటుకు కృషిచేసిన ఏ.ఎస్పీ శేషాద్రిని రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ డివిజన్ పరిధిలోని సీ.ఐలు వీర ప్రసాద్, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, ఎస్సైలు మారుతి, రమేష్, అంజయ్య, అశోక్, పృధ్వీధర్ గౌడ్, ప్రశాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఛత్తీస్గడ్ మందులు తెలంగాణకు



**వాజేడు మార్చి 26 మనవార్త**

అంతర్ రాష్ట్ర సరిహద్దు ప్రాంతమైన చత్తీస్గడ్ రాష్ట్రంలోని తల్లగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి తెలంగాణ రాష్ట్రంలోని ఛత్తీస్గడ్ సరిహద్దులో గల పేరూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో మిర్చి కోతల కోసం వలస వచ్చిన వ్యవసాయ కూలీలు సుమారుగా 5000 మంది ఉన్నారాని, భౌగోళికంగా మలేరియా ప్రభావిత ప్రాంతం కావడం వలన,మలేరియా తీవ్రత ఎక్కువ ఉన్నందువలన సరిహద్దులో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు సహాయ సహకార సమన్వయంతో మలేరియా అరికట్టాలని మలేరియా వలన ఎవరు చనిపోవద్దని మలేరియా వచ్చిన ప్రతి ఒక్కరికి చికిత్స అందాలనే లక్ష్యంతో మలేరియా మందులు తీసుకోవడం జరిగినది.ఈ మలేరియా మందులను డాక్టర్ సత్యనారాయణ తల్లగూడెం, మెడికల్ ఆఫీసర్ ఎచ్ ఈ ఓ వేణుగోపాలకృష్ణ,మలేరియా నోడల్ పర్సన్ తిరుపతి కి ఇవ్వడం జరిగినది.

# ముస్లిం మైనార్టీల కోసం ఈద్గాలను శుభ్రం చేయండి



**కల్వకుర్తి మార్చి 26 మన వార్త ప్రతినిధి.**

కల్వకుర్తి పట్టణంలోని పాత ఈద్గాను కొత్త ఈద్గాలను రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని కల్వకుర్తి పట్టణంలోని పాత, కొత్త ఈద్గా ల వద్ద పనులను కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డి పరిశీలించారు.ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేయాలనీ అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, కల్వకుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ వావిళ్ళ సంజీవ్ కుమార్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చిమ్మల శ్రీకాంత్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ లు శానవాజ్ ఖాన్, ఎజస్,, సీనియర్ నాయకులు సురేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు రమ కాంత్ రెడ్డి, మసూద్, మున్సిపల్ కమీషనర్, తహసీల్దార్ తదితరులు పాల్గొన్నారు.

# రిజర్వేషన్ బిల్లుకు అవరోధాలు రాకుండా కేంద్రం ఆమోదించేలా పకడ్బందీ వ్యూహాన్ని బీసీలు అనుసరించాలి



**-బీసీ రిజర్వేషన్ బిల్లు పార్లమెంట్ ఆమోదంలో జాప్యం జరిగితే బీసీ సంఘాల ఉద్యమం ఉదృతం అవుతుంది..**
**-పొలాస నరేందర్ అధ్యక్షులు ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం...**
**వేములవాడ మార్చి 26 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్)**

అసెంబ్లీలో ఈనెల 19న ఏకగ్రీవంగా ఆమోదం పొందిన 42 శాతం బీసీలకు రాజకీయంగా స్థానిక సంస్థలలో, విద్యా,ఉపాధి, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కల్పించుటకై ఆమోదించిన బిల్లుకు కేంద్రంలో ఎలాంటి అవరోధాలు రాకుండా ,ఈ పార్లమెంట్లోనే కేంద్రం ఆమోదించేలా పకడ్బందీగా వ్యూహాన్ని అనుసరించాలని రాష్ట్రంలోని బీసీ సంఘాలను ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు పొలాస నరేందర్ కోరారు.అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధుల సహకారంతో చట్ట బద్ధముగా, శాస్త్రీయంగా, ఆమోదం పొందుటకు గాను, అన్ని బీసీ కుల సంఘాలు బీసీ సామాజిక వేత్తలు, మేధావులు ఉద్యోగ, వ్యాపార, వ్యవసాయ సంఘాలతో పాటుగా,అన్ని వర్గాలకు చెందిన బీసీలు ,రాజకీయాలకు అతీతంగా, సమిష్టిగా, కేంద్ర ప్రభుత్వముపై ఒత్తిడి తెచ్చే విధంగా,పార్లమెంటులో బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందేలా కృషి చేయాలని నరేందర్ బీసీ సంఘాలను కోరారు.తమిళనాడు ముఖ్యమంత్రి జయలలిత బీసీ రిజర్వేషన్లు సాధించేంత వరకు, పార్లమెంట్ ఆమోదం పొందేవరకు డిల్లీలోనే ఉన్నారని నరేందర్ గుర్తు చేస్తూ, అదే తరహాలో అఖిల పక్ష నేతలను వెంటబెట్టుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిల్లీలో మకాం పెట్టాలని, సిఎంకి మద్దతుగా, వారికి అండగా బీసీ సంఘాలు ఎల్ల వేళల ఉంటారని ,42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ చేసిన చట్టాన్ని త్వరిత గతిన అమలు చేసేందుకు కృషి చేయాలని బీసీ సాధికారిత సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు పోలాస నరేందర్ అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపిన బీసీ రిజర్వేషన్ బిల్లును కేంద్ర ప్రభుత్వం త్రికరణ శుద్ధితో పార్ల మెంటు లో బిల్లు పెట్టి ఆమోదం తెలిపి,గౌరవ రాష్ట్రపతిచే ఆమోద ముద్ర వేయించి, భవిష్యత్ లో ఎలాంటి చట్టపరమైన చిక్కులు రాకుండా ,శాస్త్రీయంగా చట్టబద్ధమైన రిజర్వేషన్లు కల్పించాలని కేంద్ర ప్రభుత్వంను పోలాస నరేందర్ కోరారు.బీసీల అభ్యున్నతి కొరకు పదే,పదే మాట్లాడుతున్న వివిధ రాజకీయ పార్టీలు తమ చిత్తశుద్ధిని నిరూపించుకునే అవకాశం వచ్చిందని, పార్ల మెంటు లో బిల్లు ఆమోదం పొందేలా కృషి చేయాలని,42 శాతం రిజర్వేషన్లు చట్టబద్ధంగా పొందిన వెంటనే స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాలని,స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడంలో జరిగే జాప్యం వలన గ్రామాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వ నిధులు రావడం లేదని నరేందర్ అన్నారు.

# గాయత్రి బ్యాంకు ఖాతాదారు కుటుంబానికి ప్రమాద భీమా చెక్కు అందజేత



**జమ్మికుంట, మార్చి 26( మన వార్త ప్రతినిధి):**

ది గాయత్రి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు, జమ్మికుంట శాఖ ఆధ్వర్యంలో ప్రమాదభీమ చెక్కు పంపిణీ.గాయత్రి బ్యాంకు ఖాతాదారుడైన ముదుతనపేల్లి రాజు యొక్క కుటుంబ సభ్యులకు లక్ష రూపాయల భీమా చెక్కును పంపిణీ చేశారు.రాజు ఒక ప్రమాదంలో మరణించారు.మృతుడికి ది గాయత్రి కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు యందు గల గాయత్రి నిర్భయ సేవింగ్ ఖాతాపై గల ప్రమాదబీమా సౌకర్యం ద్వారా అతని తల్లి ముడతనపెల్లి శుశిలకు లక్ష రూపాయల భీమా చెక్కును జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ చైర్మెన్ పుల్లూరి స్వప్నా సదానందం మరియు బ్రాంచి మేనేజర్ ఒద్దుల మహేంధర్,సీనియర్ అధికారి పొల్లు ప్రవీణ్ కుమార్ ల చేతులమీదుగా అందజేశారు.ఈ సందర్భంగా మార్కెట్ చైర్మెన్ మాట్లాడుతూ ఖాతాదారులకు ఖాతాదారులకు కనీస డిపాజిట్ నే ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పిస్తూ పేద మరియు మధ్యతరగతి వినియోగదారులకు ప్రమాద భీమా కల్పిస్తూ వారికి అండగా ఉంటుందని హర్షం వ్యక్తం చేశారు. గాయత్రి బ్యాంకు వినియోగదారుల ఆర్థిక ప్రగతికి సహకారం అందిస్తుందని అభినందించారు. 24 గంటలు ఏ టీ ఎం లలో నగదు అందుబాటులో ఉంచడం ద్వారా జమ్మికుంట మరియు పరిసర ప్రాంత ప్రజలకు నగదు అవసరాలను తీరుస్తుందని చెప్పారు.అనంతరం బ్రాంచ్ మేనేజర్ ఒద్దుల మహేంధర్ మాట్లాడుతూ వినియోగదారులకు మైక్రో ఏ టీ ఎం, ఏ ఇ పీ ఎస్ సేవల ద్వారా వినియోగదారులకు చెల్లింపులు చేయడం జరుగుతుందన్నారు. తక్కువ వడ్డీకే బంగారు ఆభరణాలపై గ్రాముకు అత్యధికంగా రూ 5,500 తో ఋణాలను అందిస్తున్నారని, అలాగే రైతులకు వ్యవసాయ రుణాలను కూడా అందిస్తున్నారని తెలిపారు. జమ్మికుంట పరిసర గ్రామాలలో 16 బ్యాంకింగ్ కరస్పాండెంట్లను నియమించారని, తద్వారా పెన్షనర్లు మరియు ఇతర ఖాతాదారులు ఈ బ్యాంకింగ్ కరెస్పాండెంట్ల వద్ద బ్యాంకు లావాదేవీలను నిర్వహించుకోవచ్చని తెలిపారు. సేవింగ్ ఖాతాలు ప్రారంభించుటకు కావలసిన ఫోటో మరియు జిరాక్స్ బ్యాంకు యందే ఉచితంగా అందిస్తున్నామని, వ్యాపారస్తులకు వ్యాపార వృద్ధికై ఋణాలను అందిస్తున్నామని వినియోగదారులు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని కోరారు.

# 20 రోజుల రాజన్న హుండీ ఆదాయం



**-1 కోటి 95 లక్షల 75 వేల 168 నగదు రూపాయలు...**
**వేములవాడ మార్చి 26 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్)**

దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి 20 రోజుల హుండీలను బుధవారం ఆలయ ఓపెన్ స్లాబ్ లో లెక్కించారు. స్వామివారికి 20 రోజులగా భక్తులు సమర్పించిన కానుకలు లెక్కించగా ఒక కోటి 95 లక్షల 75 వేల 168 రూపాయల నగదు సమకూరినట్లు తెలిపారు. బంగారం 287 గ్రాములు, వెండి 18 కిలోల 500 గ్రాములు భక్తులు కానుకలుగా సమర్పించినట్లు ఆలయ అధికారులు వెల్లడించారు.

# ఏప్రిల్ 3 న సీఎం రేవంత్ రెడ్డి మంత్రివర్గ విస్తరణ




**-పలువురికి మంత్రి పదవులు దక్కే అవకాశం...**
**-యాదాద్రి భువనగిరి జిల్లా నుంచి బీర్ల ఆయిలయ్య పేరు కారారు....**
**యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి / 26 / మన వార్త జిల్లా ప్రతినిధి**

తెలంగాణలో మంత్రివర్గ విస్తరణ దిశగా వేగంగా అడుగులు పడుతున్నాయి. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం కొలువుదీరి దాదాపు యేడాదిన్నర కావస్తోంది. 2023 డిసెంబర్లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత రేవంత్ రెడ్డితో పాటు మరో 11 మంది మంత్రులుగా బాధ్యతలు చేపట్టారు. మంత్రి వర్గ విస్తరణ ఇప్పటివరకూ జరగలేదు. తాజాగా తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గ విస్తరణకు ఏఐసీసీ పచ్చజెండా ఊపింది. ఏప్రిల్ 3న కొత్త మంత్రుల ప్రమాణ స్వీకారం ఉండే అవకాశం ఉంది. ఇద్దరు బీసీలు , రెడ్డి , ఎస్సీకి మంత్రివర్గంలో చోటు దక్కనున్నట్లు తెలుస్తోంది. రాష్ట్ర కోర్ కమిటీ నుంచి ఏఐసీసీ వివరాలు తీసుకుంది. ఇప్పటికే సీఎం రేవంత్రెడ్డి , పీసీసీ అధ్యక్షుడు మహేశ్కుమార్ గౌడ్ నుంచి అభిప్రాయాలు సేకరించింది. రేవంత్ వద్దే కీలక శాఖలు హెూం , మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ , అర్బన్ డెవలప్మెంట్ , విద్య , జనరల్ అడ్మినిస్ట్రేషన్ వంటి కీలక శాఖలను రేవంత్ రెడ్డి తన దగ్గరే పెట్టుకున్నారు. అయితే మరో ఆరుగురిని మంత్రులుగా నియమించే అవకాశం ఉండగా ఇప్పటి వరకు కాంగ్రెస్ ఆ దిశగా అడుగులు వేయలేదు. ఇప్పుడు తెలంగాణ మంత్రి వర్గ విస్తరణ జరగనుంది. ఉగాది తర్వాత ఒకటి రెండ్రోజుల్లోనే కొత్త మంత్రుల ప్రమాణస్వీకారం ఉంటుందని చెబుతున్నారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి , గడ్డం వివేక్ లతో పాటు పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ ప్రకారం వాకిట శ్రీహరి ముదిరాజ్కు బెర్తులు కన్ఫామ్ అయ్యాయని అంటున్నారు. బీసీ కోటాలో మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి , వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్లు వినిపిస్తున్నాయి. ఎస్సీ కోటాలో చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకట్ స్వామికి మంత్రి పదవి దక్కే అవకాశం ఉంది. రెడ్డి కోటాలో..మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి రేసులో ఉండగా..బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి కూడా పోటీ పడుతున్నట్టు తెలుస్తోంది. ఎమ్మెల్సీలు మీర్ అమీర్ అలీఖాన్ , విజయశాంతి పేర్లు వినిపిస్తున్నాయి. ఉమ్మడి నల్లగొండ జిల్లా ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఆయిలయ్యకు కూడా అవకాశం దక్కుతుందని పక్క సమాచారం.

## బీఎస్పీ పార్టీ జమ్మికుంట మండల అధ్యక్షునిగా మహేందర్



**జమ్మికుంట, మార్చి 26( మన వార్త ప్రతినిధి):**
బహుజన్ సమాజ్ పార్టీ జమ్మికుంట మండల అధ్యక్షులు గా తనుగుల గ్రామానికి చెందిన దాసరపు మహేందర్ ఎన్నికయ్యారు.బీఎస్పీ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ అధ్యక్షుడు మంద సమ్మయ్య ఆధ్వర్యంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో మహేందర్ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ముఖ్య అతిథిగా జోనల్ కోఆర్డినేటర్ మారేపల్లి మొగిలయ్య , జిల్లా ఉపాధ్యక్షులు పల్లె ప్రశాంత్ గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యుడు ఈదునూరి రమేష్, అసెంబ్లీ ఉపాధ్యక్షుడు పెరుక శ్రీనివాస్, అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి మంతెన సంపత్, కార్యదర్శి రేణిగుంట్ల రంజిత్, కోశాధికారి రాచపల్లి రమేష్, సీనియర్ నాయకులు గిన్నారపు మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## వనవాసం చెట్లలకు వెళ్లడం పండుగ



**కడ్తాల్ మార్చి 26 మన వార్త ప్రతినిధి**
గురువారం నాడు ఉదయం 10 గంటలకు నిర్వహించిన గ్రామ పెద్దలు. యువత మాడుగుల మండల కేంద్రంలోని కలకొండ గ్రామంలో వనవాసంచెట్ల కిందికి ఎల్లడం కలకొండ గ్రామ పెద్దలు.యువత.ప్రజా ప్రతినిధులు అందరి సమక్షంలో గురువారం రోజు తేదీ.27.03.2025.ఉదయం 10 గంటల నుండి చెట్ల కిందికి వెళ్ళడం గ్రామ సమక్షంలో నిర్ణయించడం జరిగింది. కావున కలకొండ గ్రామ ఆడపడుచులు. పెద్దలు.యువకులు అందరూ పోచమ్మ గుడి దగ్గరికి వచ్చి వారి మొక్కలను తీర్చుకొని వనవాసం వెళ్లాలని కలకొండ గ్రామ కమిటీ నిర్ణయం తీసుకోవడం జరిగింది.ఈ కార్యక్రమాని అందరూ వనవాసానికి వెళ్లాలని గ్రామ పెద్దలు అందరూ సుఖ సంతోషాలతో ఒక పండుగ వాతావరణం లో జరుపుకోవాలని కలకొండ గ్రామ ప్రజలకు సూచించడం జరిగింది.

## మిస్సింగ్ కేసు నమోదు..

**జమ్మికుంట, మార్చి 26( మన వార్త ప్రతినిధి):**
ఇంటిలోను%శీ%చి వెళ్లిన యువతి సోదరుడు ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసినట్లు పట్టణ సీఐ వరంగంటి రవి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సిఐ వివరాల ప్రకారం మున్సిపల్ పరిధిలోని మోత్కులగూడెం కు చెందిన బిట్ల భవ్యశ్రీ (19) ఈ నెల 25 న ఇంట్లో తన తల్లితో గొడవపడి ఉదయం 11 గంటలకు ఇంట్లో నుండి వెళ్లిపోయిందని యువతి సోదరుడు బుధవారం ఫిర్యాదు చేయగా మిస్సింగ్ కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## మతసామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందులు



**కల్వకుర్తిమార్చి 26 మన వార్త ప్రతినిధి**
**-హిందూ ముస్లిం సోదరులు ఉగాది,రంజాన్ పండుగలు సోదరభావంతోజరుపుకోవాలి..**
**-కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి..**
రంజాన్ పండుగ సందర్భంగా కల్వకుర్తి పట్టణంలోని అబూబకర్ ఫంక్షన్ హాల్ లో ముస్లిం మైనార్టీ సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసారు.ఇట్టి ఇఫ్తార్ విందులో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇఫ్తార్ విందులు మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయని అదేవిధంగా రాబోవు ఉగాది, రంజాన్ పండుగలు హిందూ ముస్లిం సోదరులు ఐక్య మత్యంతో ప్రశాంతంగా పండుగలు సోదరభావంతో జరుపుకోవాలని అన్నారు.ఆహ్లాదకర వాతావరణం ఇఫ్తార్ విందు ముగించారు.ఈ కార్యక్రమంలో కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, కల్వకుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ వావిళ్ళ సంజీవ్ కుమార్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చిమ్మల శ్రీకాంత్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ లు శానవాజ్ ఖాన్, ఎజస్,, సీనియర్ నాయకులు సురేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు రమ కాంత్ రెడ్డి, మసూద్, మున్సిపల్ కమీషనర్, తహసీల్దార్ ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

## పంట పొలాలకు ఊస తిరుగుడు మోగి పురుగు తగిలి నష్టపోతున్నరైతులు..



**-అటు వైపుచూడని వ్యవసాయ అధికారులు..**
**గంభీరావుపేట మార్చి 26 మన వార్త ప్రతినిధి**
రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో, పంట పొలాలకు ముగిపురుగు, ఊస తిరుగుడు, వచ్చి పంట పొలాలు నష్టపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చిలుక స్వామి, అనే రైతు దాదాపు 15 ఎకరాలు వరి పంట వేసినాడు, రెండుసార్లు మందు పిచికారి చేసిన, మోగిపురుగు ఊస తిరుగుడు, పోవటం లేదని, దీనివల్ల వేసిన పంటకు దిగుబడి రాక, రైతులు నష్ట పోతున్నామని , పంట పెట్టుబడి కూడా రాదని ఆవేదన వ్యక్తం చేశారు. దీనితోపాటు పల్లె బాలయ్య, అనే రైతు ఆరెకరాల పొలం వేసినాడు వేసిన పంటకు తెగులు తగిలి , దిగుబడి రాదని నష్టపోతున్నామని, దీనికి సంబంధించిన వ్యవసాయ అధికారులు ఇప్పటివరకు, అటువైపు, కన్నెత్తి చూసిన వైనం లేదు, ఏ మందు పిచికారి చేయాలో తెలవక, ఫర్టిలైజర్ షాపులో ఇచ్చిన మందులను వాడినామని అయినా పంట పొలాలకు పురుగు పోవడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయ అధికారులు ఏం చేస్తున్నారని రైతులు ప్రశ్నిస్తున్నారు. ఆఫీసులోనే కూర్చోవడం లేదా రైతుల పొలాలు పర్యేక్షణ చేయడం లేదని, మరి వ్యవసాయ అధికారులు రైతులకు తగు సూచనలు ఇస్తాలేరని, ఇంతవరకు పంటను ఇంత నష్టపోతున్న ఇటువైపు చూసిన వైనం లేదని, ఆఫీసులకే పరిమితమయ్యారని, రైతుల ప్రశ్నిస్తున్నారు. రైతే రాజు పేరుకే తప్ప పట్టించుకునే నాధుడు ఎవరు? పంట పొలాలకు సూచనలు ఎవరు ఇవ్వాలి. రైతులు ప్రశ్నిస్తున్నారు. దీనికి సంబంధించిన అధికారులు వెంటనే స్పందించి, రైతులను ఆదుకోవాలని కోరారు.

## కోనపురి సాంబశివుడి 14వ వర్ధంతి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే



**-భువనగిరి మాజీ శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి...**
**యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి / 26 / మన వార్త జిల్లా ప్రతినిధి**
యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని స్థానిక అమరవీరుల స్థూపం వద్ద బిఆర్ఎస్ పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు , తెలంగాణ ఉద్యమ నాయకులు కోనపురి సాంబశివుడి 14వ వర్ధంతిని పురస్కరించుకుని స్థానిక నాయకులతో కలిసి ఘనంగా నివాళులర్పించిన భువనగిరి మాజీ శాసనసభ్యులు , బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ పైళ్ల శేఖర్ రెడ్డి , బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణ రెడ్డి , మాజీ కార్పొరేషన్ చైర్మన్ దూదిమెట్ల బాలరాజ్ యాదవ్. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు , మాజీ గ్రంథాలయ సంస్థల చైర్మన్ జడల అమరేందర్ గౌడ్ , రైతుబంధు సమితి మాజీ జిల్లా అధ్యక్షులు కొలుపుల అమరేందర్ , రైతుబంధు సమితి మాజీ మండల అధ్యక్షులు కంచి మల్లయ్య , మాజీ మున్సిపల్ చైర్మన్ , మాజీ జడ్పిటిసి సుబ్బూరు బీరు మల్లయ్య , మాజీ ఎంపీపీ అతికం లక్ష్మీనారాయణ గౌడ్ , పట్టణ , మండల అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు ఏవి కిరణ్ కుమార్ , జనగాం పాండు , రచ్చ శ్రీనివాస్ రెడ్డి , నీల ఓం ప్రకాష్ గౌడ్ , గుండు ముత్తయ్య గౌడ్ , పట్టణ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తల్లి మానసిక శారీరక ఆరోగ్యంతో ఉంటేనే గర్భస్థ శిశువకు మేలు



**గజ్వేల్ మార్చు 26(మన వార్త ప్రతినిధి జీ మురళి)**
తల్లి మానసిక శారీరకంగా ఆరోగ్యంగా ఉంటేనే గర్భస్థ శిశువు సంపూర్ణ ఆరోగ్యంతో ఎదుగుతుందని ఆర్య జనని ట్రస్ట్ వైస్ చైర్మన్ పీడియాట్రిక్ డాక్టర్ అనుపమ రెడ్డి అన్నారు. పుట్టే పిల్లలు సంపూర్ణమైన మానసిక వికాసం తో పాటు శారీరక ఆరోగ్యం పొందడానికి తల్లి యొక్క ఆరోగ్య మానసిక పరిస్థితులు కారణం అవుతాయన్న అంశంపై రామకృష్ణ మఠం అనుబంధ సంస్థ అయిన ఆర్య జనని ట్రస్ట్,గజ్వేల్ హైందవ సోదరులు, ఆపన్న హస్త మిత్ర బృందం సౌజన్యంతో గర్భిణీలకు బుధవారం నాడు సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణ కేంద్రంలోని కోలాభిరామ్ గార్డెన్ లో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ అనుపమ కేర్ మాట్లాడుతూ గర్భంలోని శిశువును తల్లి ఆలోచనలు, చేసే పనులు మాట్లాడే మాటలు మానసిక స్థితి ఇవన్నీ కూడా ప్రభావితం చేస్తాయన్నారు. గర్భంలోని శిశువుకు అనుభవమయ్యే పరిస్థితిలే తర్వాత శిశు వ్యక్తిత్వాన్ని గుణ సంపదను నిర్ణయిస్తాయన్నారు. సంస్కారవంతులైన దైవం పట్ల భక్తిశ్రద్ధలు కలిగిన తల్లులు ఉన్న ఇండ్లలోనే ఉన్నతమైన వ్యక్తులు జన్మిస్తారని స్వామి వివేకానంద చెప్పారన్నారు. తల్లి భావోద్వేగాలు సంరక్షణ అంతులేని ఆనందం గర్భస్థ శిశు వు యొక్క హృదయం మనసు పూర్తి వికాసం చెందడానికి ఉపకరిస్తాయన్నారు. సంతులనమైన ఆహారాన్ని తీసుకోవడం వల్ల తల్లి బిడ్డ ఆరోగ్యంగా ఎదుగుతారన్నారు. చక్కని నడవడిక, మంచి అలవాట్లు, గర్భం దాల్చిన మహిళలు ప్రతి చిన్న విషయానికి ఆందోళన పడవద్దని, భవిష్యత్తులో బిడ్డ ఏ స్థాయిలో ఎదగాలనుకుంటుందో తల్లి ఆయా రంగాలకు సంబంధించిన అంశాలను వినడం అలవాటు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సిడిపిఓ వసంత, గజ్వేల్ పట్టణానికి చెందిన గైనకాలజీ వైద్యులు నాగ మున్నయ్య, డాక్టర్ శైలజ, డాక్టర్ పద్మాజ్యోతి, డాక్టర్ మంజుల, డాక్టర్ శ్రీలత, సరస్వతి శిశు మందిర్ ప్రధాన ఉపాధ్యాయురాలు హరిణ మేడం, హైందవ సోదరీమణులుదేశపతి ఉషమ్మ తదితరులు గర్భిణీలకు వైద్య సలహాలు సూచనలు చేశారు. ఆర్య జనని యోగ మాస్టర్ మాధవి గర్భిణీలు చేయాల్సిన యోగాసనాలను వివరించగా ఆరోగ్య సలహాదారు నిహారిక, ఆహారం, నడవడిక తదితర అంశాల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో



జిల్లా మహిళా సంక్షేమ శాఖ జెండర్ కోఆర్డినేటర్ పద్మ, రామకృష్ణ మఠం ప్రతినిధి దశరథ, హైందవ సోదరులు,ఆపన్న హస్తం మిత్ర బృందం, గర్భిణీలు అంగన్వాడి సిబ్బంది ఏఎన్ఎంలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమ నిర్వహణకు హైందవ సోదరులు గజ్వేల్, ఆపన్నహస్త మిత్ర బృందం గజ్వేల్, కోలాభిరామ్ ఫంక్షన్ హాల్ రాజశేఖరరెడ్డి గార్లకు ఈ సందర్భంగా ఆర్యజనని సంస్థ వారు కృతజ్ఞతలు తెలిపారు.